# Sakshi

## పాలెం వ్యవసాయ కాలేజీకి 106 పోస్టులు

సాక్షి, హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాలకు కొత్తగా 106 పోస్టులను మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పరిశీలించిన ఆర్థిక శాఖ 80 రెగ్యులర్ పోస్టులతో పాటు 26 ఔట్‌సోర్సింగ్ పోస్టులను మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్.శివశంకర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా మంజూరు చేసిన పోస్టుల్లో అసిస్టెంట్ డీన్-1, ప్రొఫెసర్-3, అసోసియేట్ ప్రొఫెసర్-11, అసిస్టెంట్ ప్రొఫెసర్-26, మెడికల్ ఆఫీసర్-1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-1, సూపరింటెండెంట్-1, సీనియర్ అసిస్టెంట్-2, సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్-1, జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్-1, ల్యాబ్ అసిస్టెంట్-13, ఫీల్డ్ అసిస్టెంట్-17, స్టెనో-1, స్టోర్ కీపర్-1 పోస్టులున్నాయి. వీటితో పాటు 21 మంది అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్/డేటా ఎంట్రీ ఆపరేటర్-2, డ్రైవర్-3 పోస్టులను ఔట్ సోర్సింగ్‌గా గుర్తించింది.

**తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రానికి 6 పోస్టులు..**

కొత్తగా ఏర్పాటు చేసిన మెదక్ జిల్లా సిద్దిపేట సమీపంలోని తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రానికి 6 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక సీనియర్ సైంటిస్ట్, ఐదుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్ కేడర్ సైంటిస్ట్ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.